

2లో

**పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా దొడ్డ దుర్గేష్ రెడ్డి ని నియమించిన ఎమ్మెల్యే కందుల**


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

ఆగష్టు : 29 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 199


# 250 కుటుంబాలకు ఆ ఒక్క బోరు నీరే..!



- మిగతా ఆరు బోర్లు పనిచేయక 2 సంవత్సరాలు
- పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- నాకు సంబంధం లేదంటున్న ఆ ఊరి సర్పంచి

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్ట్ 28): మండలం లోని తంబళ్లపల్లె గ్రామంలో గత 2 సం, నుండి నేటికీ బోర్లు పనిచేయక నీళ్ల సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అధికారులకు తమ సమస్యను ఎన్నిసార్లు గ్రామస్తులు తెలియ పరిచినా అధికారులు మాకు చెప్పాల్సిన పనిలేదు మీ చేతనైన పని చేసుకోండి అంటున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఇక గ్రామ సర్పంచ్ అసలు తనకేమీ సంబంధం లేదు అని అనడం హాస్యాస్పదం గా ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,ఇతర ఉన్నత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అట్టహాసంగా పుల్లలచెరువు సొసైటీ చైర్మన్ ప్రమాణస్వీకార మహోత్సవం





- పాల్గొన్న టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్,పుల్లల చెరువు (ఆగస్ట్ 28): మండలం లోని చాపల మడుగు గ్రామంలో పుల్లల చెరువు సొసైటీ చైర్మన్ గా నియమితులైన పాతకోటి రామిరెడ్డి, మెంబర్లు నారువెంకట రామిరెడ్డి, పసుపులేటి పెద్ద కొండలు ల ప్రమాణస్వీకార మహోత్సవం లో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. నూతన కమిటీతో అధికారుల సమక్షంలో ఎరిక్షన్ బాబు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు శనగ నారాయణరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రతీ ఇంటికి త్రాగునీరు అందించటమే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం



- జలజీవన్ మిషన్ పనులను ప్రారంభించిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు (ఆగస్ట్ 28): ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించడమే కూటమి ప్రభుత్వం యొక్క లక్ష్యంఅని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిపేర్కొన్నారు. గురువారం ఉదయం గిద్దలూరు మండలం,దిగువమెట్ట తాండా గ్రామంలో జలజీవన్ మిషన్పథకం ద్వారా ఇంటింటికీ మంచినీటిని అందించే పైపులైన్ పనులను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రారంభించారు. మొదటగా పూజా కార్యక్రమంలో పాల్గొని, టెంకాయ కొట్టి జేసీబీ ద్వారా పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి గ్రామంలో

2లో

## కుక్కలు,కోతుల బారి నుండి కాపాడండి



### అధికారులను కోరిన డ్రైవర్స్ కాలనీ వాసులు

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్28):పట్టణం మూడో వార్డులోని డ్రైవర్స్ కాలనీ ప్రజలు తమ కాలనీలోని కుక్కలు,కోతుల బారి నుండి మాకు రక్షణ కల్పించాలని స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేయడం

2లో

## పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా దొడ్డ దుర్గేష్ రెడ్డి ని నియమించిన ఎమ్మెల్యే కందుల

మొదటి పేజి తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 28): మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షునిగా దొడ్డ దుర్గేష్ రెడ్డిని నియమించారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో నా విజయానికి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన దొడ్డ దుర్గేష్ రెడ్డి ని మార్కాపురం పట్టణ తెలుగు యువత అధ్యక్షులుగా నియమించడం జరిగింది అని భవిష్యత్తులో అతను పార్టీ కోసం మరింత కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే స్వగృహం లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కందుల రామిరెడ్డి, గుంటక సుబ్బారెడ్డి తాళ్ళపల్లి సత్యనారాయణ, ఎయంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు మౌలాలి,మండల యూత్ అధ్యక్షుడు బొగ్గు శేఖర్ రెడ్డి, నాయకులు షెక్షావలి,మీరావలి , పఠాన్ ఇబ్రహీం,ఇసుక శేఖర్, రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

## ప్రతీ ఇంటికి త్రాగునీరు అందించటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని అందులో భాగంగానే జలజీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు అందించటమే తమ లక్ష్యమన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఏడాది పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందడుగు వేసిందన్నారు.గత పాలకులు రాష్ట్రంలో సంక్షోభం సృష్టిస్తే, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వచ్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి, హనుమంత రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామ సుబ్బయ్య, సర్పంచులు కడియం శేషగిరి, కర్నాటి రామసుబ్బారెడ్డి, రిటైర్డ్ డీఎస్పీ నాయక్, శ్రీనివాస నాయక్, దప్పిలి శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ రమణారెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు (ఇంచార్జ్) కె. రాజశ్రీ, ఆరు మండలాల వ్యవసాయ అధికారులు విజయ భాస్కర్ రెడ్డి. మహబూబ్ భాష, అబ్దుల్ రఫీక్, షేక్ మొహమ్మద్, శివ గంగ ప్రసాద్, మెర్సీ, సిబ్బంది కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలు,కోతుల బారి నుండి కాపాడండి

మొదటి పేజి తరువాయి

జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కలు,కోతులు వల్ల ఇంటి నుండి బయటకు రాలేకపోతున్నామని, పిల్లలు స్కూల్లకు వెళ్లడానికి భయపడుతున్నారని, కాలనీలో కొంతమందిని కుక్కలు కరవటంతో గాయాలపాలై ఆసుపత్రిలో చేరడం జరిగిందని వారు వాపోయారు. కాలనీ నందు గల కుక్కలు, కోతులను తీసుకువెళ్లాలని మున్సిపల్ కమిషనర్ కు తమ ఆవేదన తెలియజేయడం జరిగింది. దీనికి స్పందించిన మున్సిపల్ కమిషనర్ కోతులను పట్టేవారిని వెంటనే పంపిస్తానని, కుక్కలను పట్టేవారు ఒంగోలు నుండి రావాలని వచ్చిన వెంటనే పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. డ్రైవర్స్ కాలనీ వాసులకు సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ, పి. రూబెన్, ఎస్కే నన్నేసా , వారికి మద్దతుగా అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె జాన్ బి ,ఎస్ డి షేరా, షేక్ రఫీ, షేక్ రసూల్ బి పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## కందుకూరు లో ఒక కారు సగం దగ్ధం,మరో రెండు కార్లను తగలపెట్టే ప్రయత్నం చేసిన దుండగులు..?



అగ్నిన్యూస్,కందుకూరు(ఆగస్ట్28):కందుకూరు పట్టణంలోని తూర్పు సాలెపాలెం లో ఓ ఇంటి బయట పార్కింగ్ చేసి ఉన్న మూడు కార్ల ను గుర్తు తెలియని దుండగులు తగలపెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది.దీనిలో ఒక కారు(ఏపి39ఎఫ్ యు6464) సగ భాగం కాలిపోయింది.మరొ రెండు కార్లను ఏ పి 27 ఏ ఆర్ 2909, ఏ పి 13 క్యూ 3398 లనుకూడా తగలపెట్టే ప్రయత్నం చేసినట్లు తెలుస్తుంది.కార్ల పక్కనే అగ్గిపుల్లలు కూడా పడి ఉన్నట్లు తెలుస్తుంది.బాధితుడు నరేష్ వివరాల మేరకు. .గురువారం వేకువ జామున 3.30 గం.ల సమయంలో ఏదో శబ్దం వినిపించడంతో బయటకి వచ్చి చూడగా కార్లలో మంటలు రావడంతో నీళ్ళు చల్లి, మంటలు ఆర్పివేసినట్లు తెలిపారు.నరేష్ కారు సగ భాగంకాలిపోయినట్లు కారు కి ఇన్సూరెన్స్ కూడా ఇటీవలే పూర్తయిందని, ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.సమాచారం తెలుసుకున్న ఎస్సై శివ నాగరాజు విచారణ చేపట్టారు.

## సొంత నిధులతో రహదారి బాగు చేయించిన కౌన్సిలర్ పిన్నిక



అగ్ని న్యూస్,మార్కాపురం (ఆగస్ట్ 28): ఎస్టేట్ శాంతినగర్ ఎస్సీ కాలనీకి వెళ్లే దారి మూసుకు పోవటంతో నిత్యం పనులకు వెళ్లి వచ్చే వాళ్లకు చాలా ఇబ్బంది కలుగుతున్నది అనే విషయాన్ని గమనించి 2 వ వార్డు కౌన్సిలర్ పిన్నిక మల్లికార్జున్ పెద్ద మనసు చేసుకొని సొంత నిధులతో గురువారం రోడ్డు శుభ్రం చేయటం జరిగింది. కార్యక్రమంలో ఎస్టేట్ తెలుగుదేశం పార్టీ నాయకులు, బూతు ఇన్చార్జీలు, పలువురు పాల్గొన్నారు.

## వినాయక చవితి సందర్బంగా అన్న ప్రసాద కార్యక్రమం





అగ్ని న్యూస్,తర్లుపాడు (ఆగస్ట్ 28): మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామం లో గల మెయిన్ బజార్ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం నాడు ఉభయ దాతలు ఉదయగిరి సురేంద్ర బాబు ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం ను ప్రారంభించారు. స్వామి వారి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయ దాతలు ఉదయగిరి సురేంద్ర బాబు ను శ్రీశైలం వాసవి సముదాయ సత్రం కార్యదర్శి పోలేపల్లి జనార్దన్,వేణుగోపాలస్వామి ధర్మకర్త జవ్వాజి విజయభాస్కర్, వెలుగొండ ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు కశెట్టి జగన్ బాబు, గాధంశెట్టి గిరి లు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జవ్వాజి వెంకటేశ్వర్లు, బల్లాని కృష్ణ, నేరెళ్ల జనార్దన్,గునుపూడి వెంకటేశ్వర్లు, దొగిపర్తి మల్లికార్జున రావు, చినమనగౌండ సుబ్రహ్మణ్యం , చెక్కా బాల రంగం,నేరెళ్ల శివయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయుడు మౌలాలి కి గౌరవ ప్రశంసా పత్రం

అగ్నిన్యూస్,తర్లుపాడు(ఆగస్ట్28):లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మౌలాలి భారత ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుండి గౌరవ ప్రశంసా పత్రం అందుకున్నారు.ఆగస్టు 2 నుండి 15 వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రచారానికి స్వచ్ఛందంగా పాల్గొని, భారత జాతీయ జెండాను గౌరవంగా ఎగురవేయడానికి, ఐక్యతా స్ఫూర్తిని నింపడానికి, ప్రతి ఇంటిలో తిరంగాను ఎగురవేయమని ప్రోత్సహించడం, నియమావళి ప్రకారం జాతీయ జెండాను ఎగురవేయడంలో విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కల్పించడం, జాతీయ జెండాలను ఉచితముగా పంపిణీచేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసినందుకు గుర్తింపుగా భారత ప్రభుత్వం, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నుండి సర్టిఫికెట్ ఆఫ్ హానర్ అధికారిక ధృవీకరణ పత్రాన్ని పోర్టల్ ద్వారా అందుకున్నట్లు ఉపాధ్యాయుడు మౌలాలి తెలిపారు.హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొన్నందుకు చాలాసంతోషంగా ఉందని ఉపాధ్యాయుడు మౌలాలి తెలిపారు.

## కూటమి పాలనలో వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



**- వ్యవసాయంలో సాంకేతికతతో యువతకు ఉపాధి**

**- కిసాన్ డ్రోన్ ను పంపిణి చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆఘస్ట్28): కూటమి పాలనలో వ్యవసాయ రంఘంలో విప్లవాత్మగా మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు.ఘురువారం ఉదయం గిద్దలూరు మండలం దిఘువమెట్ట తాండా గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో తాండాలో వెనుకబడిన షెడ్యూల్ క్యాస్ట్ కు చెందిన శ్రీరామ కిసాన్ ఎఫ్.ఎం.బి ఘ్రూప్ కన్వీనర్ కాట్రావత్ మాధవ నాయక్, వారి ఘ్రూప్ సభ్యులకు 80% రాయితీ పై కిసాన్ డ్రోన్ ను  పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి పొలంలో డ్రోన్ ను ఆపరేట్ చేశారు. గ్రామాల్లోని యువతకు ఉపాధి కల్పన, వ్యవసాయ రంఘంలో సాంకేతికతకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లోని  యువతకు వ్యవసాయ యాంత్రికరణ పై శిక్షణ అందించి, రూ. 9 లక్షల 80 వేల రూపాయల విలువ చేసే డ్రోగో డ్రోన్ ను,  కేవలం రూ. 2 లక్షలకే అందచేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని యువత సద్వినియోఘం చేసుకొవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ రాష్ట్రంలో అన్నీ వర్గాల సంక్షేమం,అభివృద్దే లక్ష్యంగా పాలన చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయనిధి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్ 28): ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో అండగా నిలుస్తోందని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్, ద్వారా 21 మందికి రూ. 8,94,513 లు, ముగ్గురికి ఎల్ ఓ సి ల ద్వారా రూ. 9,00,000 లు మొత్తం 17,94,513 చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహాయాన్ని మరువ కూడదని తెలిపారు. ఈ సందర్బంగా సీఎం చంద్రబాబు నాయుడు కు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్తు అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలపై మరో ఉద్యమాన్ని కొనసాగించాలి

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్28):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా నాడు 2000 సం. ఆగస్టు 28 న జరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్తు అమరవీరులకు సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక కోర్టు సెంటర్ నందు నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు అందే నాసరయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డీకేఎం రఫీ లు విద్యుత్ అమరవీరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ల చిత్రపటానికిపూలమాలు వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ ప్రతిజ్ఞ లో విద్యుత్ సంస్కరణలు ఉపసరించుకోవాలని,విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని, కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా పోరాడుతామని,విదయ్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని  ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అందే నాసరయ్య, డీకేఎం రఫీ  లు మాట్లాడుతూ మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల బాదుడును తగ్గిస్తామని చెప్పి 14 నెలల కాలంలో  రూ.15485 కోట్లు భారాలు మోపి ప్రజలనుండి వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు.ప్రస్తుతం మరల రూ.12,717 కోట్లు భారాన్ని మోపటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని ప్రజలపై ఈ భారాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని అదాని ఇతర కార్పోరేటర్లకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు.విద్యుత్ సంస్కరణలు వెంటనే ఆపేయాలని ఉపయోగం లేని సంస్కరణ వలన ప్రజల పైన భారాలు పడటం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ట్రూ అప్ సర్ చార్జీల  పేరుతో ప్రజల నుండి వసూల్లను ఆపాలని అన్నారు. నాణ్యమైన విద్యుత్ పేరుతో స్మార్ట్ మీటర్ల బిగించి ప్రజలపై మరో బాదుడుకు సిద్ధమవుతున్నారని అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను, స్మార్ట్ మీటర్ల విధానాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో  సిపిఐ ఏరియా కార్యదర్శి ఎస్కే కాసిం, హరిబాబు సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పి రూబెన్, ఎస్కే నన్నేసా, బి కాశయ్య, నాని, రైతు సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని అభినందించిన ఎమ్మెల్యే ముత్తుముల



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్28): మండలంలోని బురుజుపల్లె తాండకు చెందిన శేఖర్ నాయక్ కుమారుడు బద్రి నాయక్ నీట్ ప్రవేశ పరీక్షల్లో ర్యాంక్ సాధించి కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించారు. ఈ సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి సన్మానించారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన బద్రినాథ్ ను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి హృదయపూర్వకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించి సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, ముండ్లపాడు సర్పంచ్కడియం శేషగిరి, రామకృష్ణ బుక్కే హంజు నాయక్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## హెచ్. ఐ.వి నియంత్రణ మత్తు పదార్థములు పై అవగాహన సదస్సు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఆగస్ట్28):గిద్దలూరు పట్టణంలో ఉయ్యాలవాడ జిల్లా పరిషత్ హై స్కూల్ లో హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ ప్రాజెక్టు వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు సమగ్ర ఐ ఈ సి ప్రచార రథం 2025 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో హెచ్. ఐ. వి అనగా ఏమీ? అది ఎలా వ్యాప్తి చెందుతుంది .ఎలా వ్యాప్తి చెందదు. హెచ్. ఐ .వి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.అనే విషయాలపై అవగాహన కల్పించడం జరిగినది. ఈ వ్యాధి కి చికిత్స లేదనీ, నివారణ ఒక్కటే మార్గం అని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చిన్న చూపు లేకుండా సమాజంలో ఎలా కలిసి జీవించాలో తెలియచేయడం జరిగిందనీ తెలిపారు.క్షయవ్యాధి , సుఖవ్యాధుల గురించి అవగాహన కల్పించడం జరిగినది.కండోమ్ ఉపయోగం గురించి ,హెచ్ ఐ వి,ఎయిడ్స్ ఆక్ట్ 2017 గురించి తెలియ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రవి ,టీచర్లు వేణుగోపాల్, నాయక్,శాంతిశ్రీ మడం,ఖదరాయ సార్ , హే చ్ .ఓ. సి సిబ్బంది , ఓ ఆర్ డబ్లూ భవాని, రిబ్కా, సునీత 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వెంటనే పెన్షన్ మంజూరు చేయాలి




### విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం (ఆగస్ట్28):ఇటీవల రీ అసిస్ మెంట్ తొలగించిన అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని విహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య కోరారు.వికలాంగుల హక్కుల పోరాట సమితి వి హెచ్ పి ఎస్ యం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘం గా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సదర్భంగా యర్రగొండపాలెం నియోజక వర్గం లో స్థానిక పోలీసు స్టేషన్ దగ్గర నుండి డా బి. ఆర్ అంబద్కర్ విగ్రహం దగ్గరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి బ్యానర్ తో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ రీ అసిస్స్ మెంట్ లో అసలైన వికలాంగులకు గతంలో ఇచ్చిన సర్టిఫికెట్ లో ఉన్న వికలత్వ శాతం తగ్గించడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వయస్సు పై బడే కొలది ఆ లోపం తీవ్రం గా ఇబ్బంది పెట్టేదే కానీ సంతోష పెట్టేది కాదు అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి జి.వినయ్ మాదిగ మాట్లాడుతూ రాష్టరంలోని అర్హత ఉన్న ఏ దివ్యాంగుల పెన్షన్ పోయినా సహించేది లేదు వారి కోసం ఏ ఉద్యమం అయినా యం ఆర్ పి ఎస్ ఆద్వర్యంలో చేపడతానని దివ్యాంగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య,యర్రగొండపాలెం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కణమాల కోటేశ్వరరావు, డి.పరం జ్యోతి, కే శ్రీను, బి.బ్రహ్మ రెడ్డి, టి. వెంకటేశ్వర్లు,షేక్ నాసర్ వలి తో పాటు తదితర వికలాంగులు పాల్గొన్నారు.



## విద్యుత్ అమరవీరులకు ఘన నివాళి

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్28):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరం ఆగస్టు 28 న జరిగిన పోరాటంలో అమరులైన విద్యుత్తు అమరవీరులకు సీపీఐ ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలోని పూల సుబ్బయ్య విగ్రహం దగ్గర ఘనంగా నివాళులు అర్పించారు. విద్యుత్ అమరవీరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామిల చిత్రపటానికి సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణలు ఉపసరించాలని, విద్యుత్ అమరవీరుల ఆశయాలను సాధిస్తామని, కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా పోరాడుతామని, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల బాదుడును తగ్గిస్తామని చెప్పి 14 నెలల కాలంలో రూ. 15485 కోట్లు భారాలు మోపి ప్రజలనుండి వసూలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం మరల రూ. 12,717 కోట్లు భారాల మోపటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని ప్రజలపై ఈ భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంస్కరణల పేరుతో విద్యుత్ రంగాన్ని ఆదాని ఇతర కార్పొరేటర్లకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. విద్యుత్ సంస్కరణలు వెంటనే ఆపేయాలని ఉపయోగం లేని సంస్కరణ వలన ప్రజల పైన భారాలు పడటం తప్ప ఎటువంటి ప్రయోజనం లేదన్నారు. ట్రూ అప్ సర్ చార్జీల పేరుతో ప్రజల నుండి వసూళ్లను ఆపాలని డిమాండ్ చేశారు. నాణ్యమైన విద్యుత్ పేరుతో స్మార్ట్ మీటర్ల బిగించి ప్రజలపై మరో బాదుడుకు సిద్ధమవుతున్నారని అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను, స్మార్ట్ మీటర్ల విధానాన్ని విరమించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోయర్రగొండపాలెం సిపిఎం నాయకులు షేక్ అమీర్ భాష, విద్యార్థి సంఘ నాయకులు ఎస్.కె హిదయతుల్లా, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు టి. అంజి,కోటేష్, కొండయ్యడి నాగుల మీరా, ఎం వెంకటయ్య, సాంబశివరావు, వీరయ్య, యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# గ్రామాలలో వివో ఏలు సమర్ధవంతంగా పనిచేయాలి





వెలుగు ఏపీఎం పిచ్చయ్య

అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్28): గ్రామాలలో వివో ఏలు సమర్ధవంతంగా పనిచేసి ప్రభుత్వం వెలుగు ప్రాజెక్టు ద్వారా నిర్వహించే పనులను సకాలంలో పూర్తిచేయాలని కోరారు. పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో గల డ్వాక్రా బజారులో గురువారం వెలుగు ఏపీఎం పిచ్చయ్య మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వారికి అవగాహన కల్పించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలను మంజూరు చేయించి జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేయించాలని తెలిపారు. శ్రీనిధి, ఉన్నతి లలో బకాయిలు ఉన్నవారితో 100% రికవరీ చేయించాలని కోరారు. వయోజన విద్య కోఆర్డినేటర్ అంబటి చెన్నారెడ్డి మాట్లాడుతూ మండలంలోని వేములకోట గ్రామ పంచాయతీలో నిరక్షరాస్య మహిళలకు విద్య నేర్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు నాగయ్య, స్వామి, గోపాల్ రెడ్డి, మనోకుమారి, అకౌంటెంట్ నాగమణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు బీబులు, వివో ఏలు, గ్రామ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్నిన్యూస్,పొదిలి(ఆగస్ట్28): మండలంలోని మాదాల వారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్లో వేసినటువంటి పంటలు ఇన్సూరెన్స్ గడువు ఈ నెల చివరి వరకు మాత్రమే ఉన్నదనీ కావున ఇంకా ఎవరైనా రైతులు మిగిలి ఉంటే చేపించు కోవాల్సింది గా తెలియజేశారు. రైతు వాటాగా కందికి పంటకి ఎకరాకి 430, సజ్జ 156, వరి పంటకు 860,మిరప పంట 4500 చెల్లించి కామన్ సర్వీస్ సెంటర్స్ నందు నమోదు చేయించు కోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి కే.అరుంధతి తెలియజేశారు. రైతులు తమ పొలంలో వేసినటువంటి పంటను తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవలెను. ఇన్సూరెన్స్ చేపించుకున్న రైతుల కూడా తప్పనిసరిగా పంట నమోదు చేపించుకోవాలి. ఇన్సూరెన్స్ చేపించుకొని పంట నమోదు చేయించుకోకపోతే ఇన్సూరెన్స్ వర్తించదనీ కావున రైతులు తప్పనిసరిగా పంట నమోదు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రముకు వెళ్లి, పంట వేసిన పొలం చూపించి పంట నమోదు చేపించుకోవాలని సూచించారు. పంట అమ్ముకోవడానికి కూడా పంట నమోదు తప్పనిసరిగా ఉండాలనీ కావున పంట నమోదు రైతులు చేపించుకోవాలని తెలియజేశారు. కంది పంట లో కలుపు విషయం లో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.



## ప్రతీ రైతు ఈ పంటలో తప్పక నమోదు చేసుకోవాలి



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్28):గురువారం మార్కాపురం మండలంలోని ఇదుపూరు, బోడపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఈ పంట నమోదు గ్రామ వ్యవసాయ సహాయకులు , గ్రామ రెవిన్యూ అధికారులు కలిసి ఈ పంట నమోదు ప్రక్రియ చేయించుకోవాలని అని తెలియజేశారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన కలిగేటువంటి పంట నష్ట పరిహారము, వేసినటువంటి పంటను మద్దతు ధరకు అమ్ముకోవడానికి పంటల బీమా వర్తిస్తుందని తెలిపారు. అదే విధంగా కౌలుకు వేసుకునేటు వంటి ప్రతి కౌలు రైతు కూడా ఈ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన పంటలు బీమా పథకాన్ని ఆగస్టు 30వ తారీకు తో ముగుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అన్ని రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఎరువులు



- డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు
- వ్యవసాయ అధికారి కే నీరజ

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఆగస్ట్28):అన్ని రైతుసేవా కేంద్రాల్లో అందుబాటులో ఎరువులు అందుబాటులో ఉన్నాయనీ రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి కే నీరజ తెలిపారు. గురువారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల అధికారులు మండలంలోని తమ్మడపల్లి, గుర్రపు శాల రైతు సేవ కేంద్రాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ గ్రామంలోని పంటల సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట వేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం గురించి వివరించారు. రైతులు ఈ పథకం లో తప్పనిసరిగా భాగస్వామ్యులు కావాలని తెలియజేశారు. ఈ పథకం చివరి తేదీ ఆగస్టు 31 వరకు పొడిగించారు అని వివరించారు. కంపెనీల ద్వారా మొక్కజొన్న, పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని ఎక్కడ కూడా ఎరువుల కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపైన చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.
అనంతరం తమ్మడపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులతో కలిసి పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కంది పొలంబడి క్షేత్రాన్ని పరిశీలన చేశారు. తమ్మడపల్లి రైతు సేవ కేంద్రంలో వచ్చినటువంటి యూరియా నిల్వలను పరిశీలించారు. రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయం గా మొక్క జొన్న, కంది పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద, పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.





# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



అగ్నిన్యూస్,మార్కాపురం(ఆగస్ట్28): ఇటీవల ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి సతీమణి కందుల వసంత లక్ష్మి సీఎం సహాయనిధి నుండి వచ్చిన చెక్కులను గురువారం మార్కాపురం పట్టణంలో వివిధ వార్డులలో స్వయంగా అందజేశారు.మార్కాపురం పట్టణంలోని దూదేకుల అబ్దుల్ రెహమాన్ కు 2,57,097 రూపాయలు, నగలపాటి వెంకట రమణకి 15,541 రూపాయలు,గాలి పెద్ద చెన్నారెడ్డికి 67,729 రూపాయలు,కందెపు పుల్లమ్మకి 98,864 రూపాయలు,షేక్ బాదుల్లాకి 22,260 రూపాయలు,పైడిమర్రి శ్రీనివాసులుకి 86,058 రూపాయలు,దేవతి ప్రకాష్ రావు కు 1,15,386 రూపాయలు,దూదేకుల చిన్న మీరావలికి 1,31,595 రూపాయలు, సయ్యద్ సుభానికి 1,15,536 రూపాయలు,మొత్తం 9,10,066 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ను సందర్శించిన ఎస్ఐ శ్రీరాం



అగ్ని న్యూస్, కనిగిరి (ఆగష్టు 28): సిఐ ఖాజావలి ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రీరాం గురువారం పలు వినాయక మండపాల ను సందర్శించి,నిర్వాహకులతో సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, నిమజ్జనం సమయంలో ఎటువంటి ఘర్షణలు లేకుండా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.మండలం లోని బోయలపాలెం,రామాలయం వీధి, బొడ్డు చావిడి మండపాలను ఎస్ఐ శ్రీరాం సందర్శించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)